8, 9 తేదీల్లో బిసి సంఘం చలో ఢిల్లీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలకు కేంద్ర ప్రభుత్వం అడుగడుగునా తీవ్రమైన అన్యాయం చేస్తోందని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గా నరేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసిలను బిచ్చగాళ్లుగా చూసూ కేంద్ర ఆర్థిక బడ్జెట్‌లో రూ.రెండు వేల కోట్లు కేటాయించడం దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. స్థానిక వీఎల్ పురంలో ఉన్న గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసిల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడానికి ఈ నెల 8, 9 తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని తలపెట్టినట్టు వివరించారు. మరుకుర్తి కుమార్, బర్ల సీతారత్నం, భవానీ గణేష్, పిల్లా నివాస్, శరత్‌కుమార్, అంకం గోపి, కిరణ్, రుక్కు, వినయ్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు.

యూరియా కృత్రిమ కొరత..

- డిమాండ్‌కు తగ్గట్టుగా నిల్వలు
- చక్రం తిప్పుతున్న డీలర్లు
- అధిక ధరలకు విక్రయాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లావ్యాప్తంగా రబీ సీజన్ ప్రారంభమైన విషయం విదితమే. దీంతో రైతులు సాగు పనులలో నిమగ్నమై ఉన్నాయి. జిల్లాలో రైతుల అవసరాలకు తగ్గట్లుగా నిల్వలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి రూ.270 విలువ చేసే యూరియాను రూ.320 నుంచి రూ.350 వరకూ విక్రయిస్తున్నారు. ఒక ఎకరా వరికి కనీసంగా 5 బస్తాలు వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన ఐదెకరాల రైతుపై అక్షరాలా రూ.500 నుంచి రూ.750 అదనపు భారం పడుతోంది. జిల్లాలో 75 సహకార సంఘాలు ఉన్నాయి. 160 మంది డీలర్లు ఉన్నారు.367 ఆర్‌బికేలున్నాయి. ఆర్‌బికెల్లో ముందుగా నగదు చెల్లించిన అనంతరం డెలివరీ ఇస్తామనడంతో తొలుత పెట్టుబడి పెట్టే ఆర్థిక శక్తి లేక రైతులు వెనకడుగు వేస్తున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో డీలర్లను ఆశ్రయిస్తున్నారు. దీన్ని అవకాశంగా మార్చుకుని డీలర్లు చక్రం తిప్పుతున్నారు. అధికధరలకు విక్రయిస్తున్నారు.

చక్రం తిప్పుతున్న డీలర్లు

జిల్లాలో ఉన్న కొద్ది మంది డీలర్లు ఈ దందాను సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాకు వచ్చిన యూరియా లోడ్‌లో 50 శాతం ఈ నలుగురు డీలర్లే దక్కించుకున్నట్టు తెలుస్తోంది. జిల్లాలో 160 మందికి పైగానే డీలర్లు ఉన్నారు. రైతులకు కొరత లేకుండా జిల్లాకు వచ్చిన యూరియాను డీలర్లందరికీ సరఫరా చేయాలి. యూరియాలో కొందరు డీలర్లుకు చేరినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే ఎక్కువ వసూలు చేస్తూ రిటైల్ దుకాణాలకు తరలిస్తున్నారు. బస్తాకు రూ.20 అదనంగా సబ్ డీలర్లకు అందిస్తున్నారు. సబ్ డీలర్లు మరో రూ.20 లాభం తీసుకుని రైతులకు ఇస్తున్నారు. ప్రభుత్వం బస్తా యూరియా ధరను రూ.268గా నిర్ణయించగా, ఆ నలుగురు డీలర్లు, సబ్ డీలర్ల వ్యవహారంతో బస్తా యూరియా రూ.300 నుంచి రూ.330కి పెరిగింది. ఒక్క బస్తా మీద రూ.60 అదనంగా రైతు చెల్లించాల్సి వస్తోంది. ఎకరాకు మూడు బస్తాల యూరియా అవసరం. ఈ లెక్కన ఒక్క రైతు మీద రూ.200 అదనపు భారం పడుతోంది. ఈ రబీ సీజనలో 2లక్షల ఎకరాలకు పైగా వరి పంటను సాగు చేస్తారు. దీంతో కోట్లలో నష్టపోతున్నారు.

జిల్లాలో రైతులపై రూ.40 కోట్ల భారం

ప్రస్తుత రబీ సీజన్‌కు జిల్లాలో47 వేల మెట్రిక్ టన్నుల డిమాండ్ ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అంచనాలకు తగ్గట్లుగా డెలివరీ వస్తోంది. ఇప్పటి వరకు 35 వేల మెట్రిక్ టన్నుల ఎరువుల విక్రయం జరిగినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఈ సీజన్‌లో సుమారు 2 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయాశాఖ అంచనా వేసింది. మరో 18,789 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయి. యూరియా 7294 మెట్రిక్ టన్నులు, డిఏపి 1680, ఎంఒపి 2237, కాంప్లెక్స్ ఎరువులు 7579 మెట్రిక్ టన్నులు నిల్వలు ఉన్నాయి. వరిసాగు ఎకరానికి మూడు నుంచి ఐదు బస్తాలు, మొక్కజొన్న, పత్తి, సోయా పప్పుదినుసు పంటలకు సైతం ఎకరానికి మూడు నుంచి నాలుగు యూరియా బస్తాలు వాడుతున్నారు. ఎకరాకు సుమారు రూ.200 చొప్పున లెక్కించినా సుమారు రూ.40 కోట్ల భారం పడుతోంది.

బస్తాకు రూ.320 చొప్పన కొనుగోలు చేశాను

20 ఎకరాలు వరి సాగు చేస్తున్నాను. ఇటీవల యూరియా బస్తా రూ.320 చొప్పున కొనుగోలు చేశాను. డీలర్లు యూరియా లేదంటున్నారు. రెండ్రోజులు యూరియా కోసం షాపునకు వెళ్లి తిరిగొచ్చాను. ఇక తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరకు కొనుగోలు చేశాను. అధికారులు చొరవ తీసుకోవాలని పిండికట్టలు (యూరియా) సాధారణ ధరలకు విక్రయించేలా చర్యలు చేపట్టి రైతులకు అండగా నిలవాలి.

- మహేష్, వరి రైతు శ్రీరంగపట్నం, కోరుకొండ మండలం

జిల్లాలో యూరియా కొరత లేదు

జిల్లాలో యూరియా కొరత లేదు. రైతుల అవసరాలకు తగ్గట్టు అందుబాటులో ఉంచుతున్నాము. ఎక్కడైనా డీలర్లు అధిక ధర డిమాండ్ చేస్తే వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచిస్తున్నాము. ఇప్పటి వరకూ 35 వేల మెట్రిక్ టన్నుల ఎరువుల విక్రయాలు జరిగాయి. మరో 18.789 మెట్రిక్ టన్నుల ఎరువులు అందబాటులో ఉన్నాయి. సర్‌ప్లస్‌లో నిల్వలు ఉన్నాయి.

- ఎస్.మాధవరావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి

కార్మికులకు మద్దతు తెలుపుతున్న సిఐటియు నేతలు

కార్మికుల సమస్యలపై ఉద్యమం ఉధృతం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఎపి పేపర్ మిల్లు కార్మికుల రిలే నిరాహార దీక్షకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టి.అరుణ్, జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమరాజు శనివారం మద్దతు తెలిపారు. వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. పేపర్ మిల్లు కార్మికులు తమ న్యాయమైన కోర్కెల సాధనకు 25 రోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తుంటే యాజమాన్యం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే యాజమాన్యం తన మొండి వైఖరి వదిలి కార్మికులకు న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యాజమాన్యం గుర్తింపు ఎన్నికలు వెంటనే జరపాలని, క్యాంటీన్ రేట్లను తక్షణమే తగ్గించాలని, కాంట్రాక్టు కార్మికులను సీనియారిటీ ప్రకారం పర్మినెంట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌ను బాగు చేయించి తక్షణమే కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. శనివారం చేపట్టిన రిలే నిరాహార దీక్షలో కార్మికులు టి.నాగేశ్వరరావు, వి.రాజా, ఎం.కిషోర్, టి.సత్యనారాయణ, కె.అప్పలకష్ణ, జి.అప్పారావు, ఎస్‌పి.యాదవ్, బి.శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని ధర్నా

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

బైఠాయించిన గ్రామస్తులు, సిఐటియు నేతలు

పని చేస్తుండగా మట్టి పెళ్లలు పడి మృతి చెందిన దళిత కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బంధువులు, గ్రామస్తులు సిఐటియు ఆధ్వర్యాన రాజమహేంద్రవరంలోని ప్రభుత్వాసుపత్రివద్ద శనివారం రోడ్డుపై బైఠాయించారు. కోరుకొండ మండలం కోటికేశవరం గ్రామానికి చెందిన బి.రాంబాబు వంతెన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు మట్టి పెళ్ళలు పడి చికిత్స పొందుతూ మరణించాడు. 24 గంటలు గడుస్తున్నా కాంట్రాక్టర్ నుండి ఇలాటి స్పందనా లేకపోవడంతో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు పాల్గొని మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ దళిత కార్మికుడు రాంబాబు చనిపోయి 24 గంటలు గడుస్తున్నా కాంట్రాకర్ నుండి ఇప్పటివరకు ఎలాంటి స్పందనా లేకపోవడం దుర్మార్గం అన్నారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా 12 అడుగుల లోతులో దింపడం వల్ల కార్మికుడి ప్రాణాలు కోల్పోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మృతుని కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనుల్లో రాజీ పడే ప్రసక్తే లేదు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ

నగరాభివృద్ధి విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడనని, ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేస్తానని ఎంపీ మార్గాని భరత్ రామ్ స్పష్టం చేశారు. శనివారం రాత్రి నగరంలోని వివేకానంద జంక్షన్ నుంచి సీతంపేట జంక్షన్ వరకూ రూ.65 లక్షలతో చేపట్టబోయే తారు రోడ్డు పనులకు ఎంపీ భరత్ శంకుస్థాపన చేశారు. ఆర్ట్స్ కళాశాల ప్రక్క రోడ్డులో రూ.87 లక్షలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలలో ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నగరంలో వివిధ డివిజన్లలో 'గడప గడపకూ మన ప్రభుత్వం', 'గుడ్ మార్నింగ్ రాజమండ్రి' కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడు ఆయా ప్రాంత ప్రజలు వారి వ్యక్తిగత సమస్యలతో పాటు డివిజన్లలో దీర్ఘకాలంగా తిష్టవేసిన సమస్యలను పరిష్కరించడమే ప్రస్తుతం తన బాధ్యత అన్నారు. నగరాభివృద్ధి విషయంలో తనకు అన్ని విధాలా సహకారాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇస్తున్నారని, రాజమండ్రి అభివృద్ధి విషయంలో సిఎం ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఎంపీ భరత్ తెలిపారు. ఆయన సంపూర్ణ ప్రోత్సాహంతోనే నగరంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ కె.దినేష్ కుమార్, రుడా ఛైర్‌పర్సన్ మేడపాటి షర్మిలా రెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, అరిగెల బాబు, తాతబ్బాయి, నగర పాలక సంస్థ ఎస్ఇ పాండు రంగారావు, వైసిపి నేతలు పాలిక శ్రీను, నక్కా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

11న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు 9వ అదనపు జిల్లా జడ్జి పి.అన్నపూర్ణ తెలిపారు. ఈ అదాలత్‌తో రాజీ పడే కేసులతోపాటు కుటుంబ తగాదా కేసులు, పబ్లిక్ లిటిగేషన్ కేసులు పరిష్కరిస్తామని అన్నపూర్ణ తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించు కోవడం వలన కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవుతుందని జడ్జి అన్న పూర్ణ తెలిపారు.

153 టన్నుల బియ్యం వేలం

ప్రజాశక్తి-గోపాలపురం

వివిధ కేసుల్లో పట్టుకుని సీజ్ చేసిన 153 టన్నుల పిడిఎస్ బియ్యానికి వేలం నిర్వహించగా రూ.33.7 లక్షల ధర లభించినట్టు కొవ్వూరు ఎఎస్ఒ విజయ భాస్కర్ రావు తెలిపారు. శనివారం గోపాలపురం మార్కెట్ యార్డ్‌లో సీజ్ చేసిన బియ్యంకు వేలం పాట నిర్వహించారు. ఈ మేరకు ఎఎస్ఒ మాట్లాడుతూ ఈ వేలం పాటలో ఐదుగురు పాల్గొన్నట్లు తెలిపారు. తాడేపల్లిగూడెం చెందిన పాటదారుడు రూ.33 లక్షల 7 వేలు ధరకు బియ్యం పాట పాడినట్లు తెలిపారు.

మునికూడలి ఇసుక ర్యాంపులో తనిఖీలు

ప్రజాశక్తి - సీతానగరం

ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు జరుపుతున్న దృశ్యం

మునికూడలిలో జెపి సంస్థ ఆర్కే పేరును నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపులో గనుల శాఖ ఇడి విష్ణువర్ధనరావు, ఎస్ఇబి ఎఎస్‌పి సోమశేఖర్, పోలీస్, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. జెపి సంస్థకు చెందిన సిబ్బంది వారు నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపు నుంచి లోడింగ్ చేసే భారీ యంత్రాలను రహస్య స్థలానికి తీసుకుని పోయి దాచివేశారు. పక్కనే నూతనంగా రాజమహేంద్రవరానికి చెందిన దొరబాబు, విజయవాడకు చెందిన సుబ్రహ్మణ్యం తాళ్లపూడి మండలం ప్రక్కిలంకకు చెందిన భూముల్లో ఇసుకను యంత్రాల సాయంతో లారీలకు లోడ్ చేసి బిల్లులు ఇచ్చి ఇసుక వ్యాపారం చేస్తున్నారు. తమకు హోమ్ మంత్రి పిఎ సాయంతో జెపి సంస్థ నుంచి ప్రక్కిలంక భూముల్లో ఇసుక తవ్వకాలకు అనుమతులు మంజూరు చేశారని వారు వాదనకు దిగారు. జెపి సంస్థకు చెందిన సిబ్బంది రాష్ట్రం మొత్తం మీద 2023 మే 13 వరకు రాష్ట్రంలో ఉన్న ఇసుకను అమ్మేందుకు అనుమతి ఉందని అంటున్నారు. ఈ విషయమై సర్వే చేసిన అధికారులు సంబంధిత భూములు తాళ్లపూడి మండలం ప్రక్కిలలంకకు చెందిన ప్రభుత్వ భూములని నిర్ధారించారు. దీనిపై తగు చర్యలకు అధికారులు సిద్ధమవుతున్నట్టు తెలిపారు.

చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి- గోకవరం

టిడిపి అధినేత చంద్రబాబు జగ్గంపేట పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ ముఖ్య నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15, 16 తేదీల్లో చంద్రబాబు నియోజకవర్గంలో పర్యటిస్తారని 15న మధురపూడి విమానాశ్రయానికి మూడు గంటలకు వస్తారన్నారు. విమానాశ్రయం నుండి అధినేత వెంట ర్యాలీగా బయలుదేరి గుమ్మళ్లదొడ్డిమీదుగా గోకవరం చేరుకుని టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తారన్నారు. మల్లిశాల మీదుగా జగ్గంపేట వెళ్లి ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ప్రారంభిస్తారని, అక్కడ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతారని చెప్పారు. అనంతరం జగ్గంపేటలో జ్యోతుల నవీన్ క్యాంప్ ఆఫీస్ వద్ద బస చేస్తారని తెలిపారు. 16న కాకినాడ పెద్దాపురంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగరౌతు రామకష్ణ, అడపా భరత్ కుమార్, ఉంగరాల రాము, కన్నబాబు, పాలూరి బోసుబాబు, ఈది అశోక్, గునిపే భరత్, బత్తుల సత్తిబాబు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పలువురికి ఆయుర్వేద వైద్య సేవలు

ప్రజాశక్తి-నిడదవోలు

రిటైర్డ్ స్టేట్ గవర్నమెంట్ ఉద్యోగుల ఆధ్వర్యంలో స్థానిక పెన్షనర్ల సంఘ భవనంలో శనివారం ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వైసిపి సీనియర్ నాయకుడు, కౌన్సిలర్ కామిశెట్టి సత్యనారాయణ ప్రారంభించారు. ఆయుర్వేద వైద్యులు కె.శ్రీవిద్య రోగులను పరక్షించి మందులు పంపిణీ చేశారు. అనంతరం అవార్డు గ్రహీత వైద్యులు కె.శ్రీవిద్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బలగం అప్పారావు, సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొన్నబత్తుల రామారావు, కోశాధికారి ఎలిపిన శేషగిరిరావు. సభ్యులు దేవిశెట్టి వీరభద్రరావు, పొన్నా సుబ్రహ్మణ్యం, శెట్టి శమంతకమణి, బోయిన నాగేశ్వరరావు, భావన నాగేశ్వరరావు, కృష్ణమాచారి, గూడపాటి సుబ్బారావు, అబ్రహం పాల్గొన్నారు.

వసంత కుమార్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి -దేవరపల్లి

మాజీ మంత్రి వట్టి వసంత కుమార్‌కు పలువురు శనివారం ఘనంగా నివాళులర్పించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కెవికె.దుర్గారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పి.రామలక్ష్మి, కె.శిరోమణి, పార్టీ టౌన్ అధ్యక్షులు డి.గంగాధరం, వార్డు సభ్యులు పి.గోపాల్, సొసైటీ అధ్యక్షలు కె.శ్రీను పాల్గొన్నారు.

జాతీయ సాహిత్య సదస్సు ముగింపు

ప్రజాశక్తి-రాజానగరం

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్యులు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల జాతీయ సదస్సు శనివారం ముగిసింది. ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి పాల్గొని మాట్లాడుతూ తెలుగు భాషకు ఎంతో ప్రాచీన చరిత్ర ఉందన్నారు. ఈ మూడు రోజుల సదస్సులో భాషలోని వివిధ కోణాలను, సాహిత్య, చారిత్రక, సామాజిక నేపథ్యాలను వక్తలు, పరిశోధకులు వివరించారని తెలిపారు. తెలుగు భాష ఔనత్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి సదస్సులు ఎంతో దోహదపడతాయన్నారు. ఒఎస్‌డి ఆచార్య ఎస్.టేకి, జాతీయ సదస్సు సంచాకుడు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, కన్వీనర్ డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, ఆచార్య సి.వి.శివరామకృష్ణ ప్రసంగించారు. కన్వీనర్ తరపట్ల సత్యనారాయణ రచించిన యజ్ఞ అనే వాస్తవిక వచన కవిత్వం కన్నడంలో డాక్టర్ ఎ.మునిరాజా అనువదించిన పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కెవిఎన్‌డి.వరప్రసాద్, డాక్టర్ పివిబి.సంజీవరావు, బి.వెంకటేశ్వర్లు, నూజిళ్ల శ్రీనివాసరావు, డాక్టర్ ఎస్.సుధారాణి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి -గోకవరం

గుమ్మళ్లదొడ్డిలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హెచ్‌ఎం ఉషారాణి ఆధ్వర్యంలో శనివారం గోకవరం ఎస్ఐ శివ నాగబాబు దిశ, పోక్సో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శివనాగు బాబు మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలపై పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ పి.చిన్ని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

ప్రజాశక్తి-గోపాలపురం

నేడు మండలంలోని హుకుంపేట గ్రామంలో హోతా రాజా కోల్డ్ స్టోరేజ్ వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని సీతారామ శాస్త్రి, రాజబాబు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించినట్లు తెలిపారు. అనారోగ్య సమస్యలు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హోప్ సెంటర్‌లో పేదలకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-ధవళేశ్వరం

స్థానిక యర్రకొండ హోప్ సెంటర్‌లో జాషువా కల్లేపల్లి ఆధ్వర్యంలో హోమ్ మంత్రి తానేటి వనిత శనివారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. సుమారు 2000 మంది పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ మాట్లాడుతూ నిరుపేదలకు దుస్తుల పంపిణీకి పిలిచిన వెంటనే వచ్చిన హోమ్ మంత్రి తానేటి వనితకు, రుడా ఛైర్‌పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మోర్త పాఠశాలలో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తనిఖీ చేస్తున్న డిఇఒ అబ్రహాం

ప్రతి విద్యార్థి ఇంటి వద్ద ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబులను ఉపయోగించి అత్యంత విలువైన బైజూస్ కంటెంట్‌ను వినియోగించుకోవాలని డిఇఒ ఎస్.అబ్రహాం సూచించారు. మండలంలోని మోర్తలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఇచ్చిన ట్యాబులను పరిశీలించారు. బైజూస్ కంటెంట్ విధానం గురించి పలు సూచనలు చేశారు. ఉన్నత పాఠశాలలో తరగతులు విలీనం అయిన నేపథ్యంలో విద్యార్థుల పఠనాసామర్థ్యాల పెంపుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పివిఎస్.నాగరాజు పాల్గొన్నారు.

పథకాలను వివరించాలి

ప్రజాశక్తి -దేవరపల్లి

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత గృహ సారధులదేనని గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. శనివారం స్థానిక ఎవిఆర్ ఫంక్షన్ హాల్లో గ్రామ వాలంటీర్లు గహసారధుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గహ సారథులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.దుర్గారావు, ఎఎంసి చైర్మన్ జనార్ధనరావు, వెంకటేశ్వర రావు, జెడ్పిటిసి స్వర్ణలత పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



రుణాలు కావాలా..? అవి ఆవిరైపోయిన బాండ్లయ్యా..చెల్లవు..!!

విజేతలైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఇటీవల రాజమహేంద్రవరంలో అండర్ 17 విభాగంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో వివిధ విభాగాల్లో తాళ్లపూడి పరస పద్మరాజరావు జెడ్‌పి పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్టు ఇన్‌ఛార్జి హెచ్‌ఎం మూర్తి తెలిపారు. 80 కేజీల బాక్సింగ్‌లో పదో తరగతి విద్యార్థిని సాధనాల సుప్రజ రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించిందన్నారు. కబడ్డీలో కొడమంచిలి సందీప్ త్రోబాల్‌లో జి.సతీష్, ఎం.పండు ప్రతిభ కనబరిచారని మూర్తి తెలిపారు. ఇదిలా ఉంటే బాక్సింగ్‌లో మెడల్ సాధించిన సుప్రజను పీడీ శ్రీలక్ష్మిని ఉపాధ్యాయులు అభినందించారు.

నేరాలు ఘోరాలు

యువతి అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-ధవళేశ్వరం

యువతి అదృశ్యంపై యువతి కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. ధవళేశ్వరంలో లక్ష్మీ జనార్దన స్వామి కాలనీకి చెందిన యువతి సాయి మాధవి ఈ నెల 1న అర్ధరాత్రి ఇంటి నుంచి అదృశ్యమైంది. యువతి కుటుంబసభ్యులు చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించకపోవడంతో ధవళేశ్వరంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఎం.కేశవరావు కేసు నమోదు చేశారు.

ప్రమాదానికి గురైన వ్యక్తి మృతి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

కూలిపనికి వెళ్లిన వ్యక్తి ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతిచెందాడు. స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కోటిలింగాలపేటకు చెందిన బులా రాంబాబు శుక్రవారం నాగుండ్లపల్లి రోడ్డులో కల్వర్టు నిర్మాణానికి తోటి గ్రామస్తులతో కలిసి కూలి పనికి వెళ్లాడు. ఎస్షార్ట్ తవ్వుతుండగా పైనుండి మట్టిపెళ్లలు విరిగిపడటంతో రాంబాబు తీవ్రగాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాంబాబు శనివారం మృతిచెందాడు. మతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.మతుని సోదరుడు ధర్మరాజు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-నల్లజర్ల

వివాహేతర సంబంధం కారణంగా మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. ముక్కుపచ్చలారని ముగ్గురు పిల్లలను వదిలి ప్రాణం తీసుకుంది బంధువులు, నల్లజర్ల పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నల్లజర్లలోని, ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ముదిరాజుల వీధిలో అల్లే గంగ శనివారం ఉదయం పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. గంగ భర్త గత మూడేళ్ల క్రితం ప్రమాదంలో చనిపోయాడు. ఆమె తన ముగ్గురు పిల్లలను కూలి చేసుకుంటూ పోషిస్తోంది. దూబచర్ల గ్రామానికి చెందిన కందుల శామ్యూల్ రాజుతో ఈమెకు అక్రమ సంబంధం ఉంది. అయితే శుక్రవారం ఇంటికి వచ్చి గంగను కొట్టి, హింసించి వెళ్లిపోగా మనస్థాపానికి గురై ఆమె శనివారం పురుగుమందు తాగి అపస్మార్క స్థితిలోకి వెళ్లింది. చికిత్స కోసం ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గంగ మృతి చెందింది గంగ తండ్రి నల్లకాసుల శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లజర్ల సిఐ లక్ష్మణ్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వీడిన వివాహిత అదృశ్యం కేసు

ప్రజాశక్తి-తాళ్లపూడి

మూడు నెలల క్రితం తాళ్లపూడి పోలీస్ స్టేషన్లో నమోదైన రాగోలపల్లి గ్రామానికి చెందిన వివాహిత మిస్సింగ్ కేసు మిస్టరీ శనివారం వీడిందని తాళ్లపూడి ఎస్ఐ కెవి.రమణ తెలిపారు. వివరాలివి.. రాగోలపల్లికి చెందిన వివాహిత నీరుకొండ జ్యోతి అత్తింటి వద్ద నుంచి అదృశ్యమై ఆమె తల్లిదండ్రులతో శనివారం తాళ్లపూడి పోలీస్స్టేషన్లో ఎస్ఐ వద్ద హాజరైంది. అయితే వివాహిత అదృశ్యం విషయమై ఆమె తల్లిదండ్రులు, బంధువులు గతంలో పోలీస్ స్టేషన్ ఎదుట నిరాహార దీక్షలు కూడా చేశారు. శనివారం వివాహిత మాత్రం తన భర్త, అత్త, ఆడపడుచుల వేధింపులు తట్టుకోలేక ఇంటి నుంచి వెళ్లిపోయి విజయవాడ, రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాలలో తిరుగుతున్నానని చెప్పింది. తన అదశ్యంపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని పోలీసుల వద్ద పేర్కొంది. వివాహిత ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా క్రిమినల్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

స్వాధీనం చేసుకున్న మద్యంసీసాలు

162 సీసాల మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-కాట్రేనికోన:

మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని 162 సీసాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పల్లం పంచాయతీ పరిధిలోని బెల్టుషాపు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి మద్యం విక్రయిస్తున్న కాటం స్వామిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 162 సీసాలను స్వాధీనం చేసుకుని నిందితుడిని పోలీసు స్టేషన్కు తరలించారు. ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ అక్రమ మద్యం తరలింపు, బెల్టు షాపుల నిర్వహణ, సారా అమ్మకాలపై కఠినంగా వ్యవహరిస్తామని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుంటే సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

కాపలాదారుడు అరెస్ట్

ప్రజాశక్తి -కాట్రేనికోన

చెయ్యేరు అగ్రహారంలో రొయ్యల చెరువలు నిర్వహిస్తున్న చిక్కం ద్రాక్షారామ భీమేశ్వరరావుకు చెందిన చెరువుల వద్ద కొంత కాలంగా కాపలదారునిగా ఉంటున్న బ్రాహ్మణ చెరువు గ్రామానికి చెందిన దార్ల హరి వెంకట రమణ ను అరెస్టు చేసినట్లు కాట్రేనికోన ఎస్ఐ టి.శ్రీనివాస్ తెలిపారు. శనివారం పోలిసులు తెలిపిన వివరాలి.. తాను లేని సమయంలో రొయ్యలకు సంబంధించిన రూ.12 వేలు విలువ చేసే మందులను దొంగిలించి సొమ్ము చేసుకుంటున్నట్లు యజమాని భీమేశ్వరరావు కాపలాదారుడు హరి వెంకట రమణపై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి, ముమ్మిడివరం కోర్టులో హాజరు పరచగా నిందితునికి మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రూ. 35 కోట్లతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. తాళ్లరేవు రక్షిత తాగునీటి పథకం వద్ద రూ.2 కోట్ల 60 లక్షలతో నిర్మించనున్న రాపిడ్ సాండ్ ఫిల్టర్కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రెడ్డి అరుణసుహాసిని దేవి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడారు. తాళ్లరేవులో నిర్మించిన రాపిడ్ సాండ్ ఫిల్టర్ ప్రాజెక్ట్ ద్వారా తాళ్లరేవు, పోలేకుర్రు, పంచాయతీలతో పాటు కోరంగి పంచాయతీలోని సీతారామపురంలో పూర్తిస్థాయి తాగునీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఆరు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండలానికి చమురు సంస్థల సిఎస్ఆర్ నిధులు రూ. 30 కోట్లతోపాటు వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు రూ.1650 కోట్లు కేటాయించగా దాంట్లో తాళ్లరేవు మండలానికి రూ.15 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ పథకంలో భాగంగా అనపర్తి లక్ష్మీ నరసాపురం వద్ద నుండి తాళ్లరేవు మండలానికి డైరెక్ట్ పైపులైను వేయ నున్నట్లు, రానున్న రెండు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎఇ కె.వెంకట చౌదరి, ఎంపిపి రాయుడు సునీత, జడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, వైకాపా నాయకులు దున్న జనార్దన్ రావు, కుడుపూడి శివన్నారాయణ, కాదా గోవింద కుమార్, రాయుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



తాళ్లరేవులో రాపిడ్ సాండ్ ఫిల్టర్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ

10 నుంచి 12 వరకు బషీర్ బీబీ ఉర్సు ఉత్సవాలు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

పొన్నాడ గ్రామంలో ఈ నెల 10 నుంచి 12 వరకు, శుక్ర, శని, ఆదివారాల్లో మూడు రోజులు పాటు నిర్వహించనున్న బషీర్ బీబీ (బంగారు పాప) 68వ ఉరుసు ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. మూడు రోజుల ఉత్సవాలలో అత్యంత ప్రత్యేకమైనది గంధోత్సవం ఇది ఆఖరు రోజైన ఆదివారం మూలపేటలో ఉన్న షేక్ మౌలా సాహెబ్, ఎం.డి.తాజుద్దీన్ బాబా ఇంటి వద్ద నుండి గంధాన్ని ఊరేగింపుగా తీసుకువస్తారు. ఆ గంధంతో బంగారు పాపకి పూజలు చేసి అనంతరం భక్తులకు పంపిణీ చేస్తారు. ఈ ఉత్సవాల సందర్భంగా రేడియో, టివి సింగర్స్ తో ఖవ్వాలి నిర్వహిస్తారు అని తెలిపారు.

మస్కట్లో అంబేద్కర్ మహిళా సేవాసమితి

విదేశాల్లో అంబేద్కర్ మహిళా సేవా సమితి ఏర్పాటు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మస్కట్ దేశంలో నూతనంగా బిఆర్ అంబేద్కర్ మహిళా సేవా సమితి ఏర్పాటు చేసినట్లు అంతర్జాతీయ బిఆర్ అంబేద్కర్ సేవ సంఘం అధ్యక్షులు గొలగాని రాజు తెలిపారు. సేవా సమితి నూతన అధ్యక్షురాలుగా ఎంపికైన వంకా రమణ మాట్లాడుతూ సమితి సేవలు మస్కట్తో పాటు ఓమన్ దేశంలో సైతం విస్తరింప చేస్తామన్నారు. తమ సమితి ద్వారా కులమతాలకు అతీతంగా అందరితో కలిసి సేవలందిస్తామన్నారు. సమితి ఉపాధ్యక్షురాలుగా దేవి, కోశాధికారి జ్యోతి, సింగర్ అరుణ కుమారి, కార్యవర్గ సభ్యులు లక్ష్మీ మాత అంజలి, లక్ష్మీ పద్మ గ్రూప్ ఇన్ఛార్జులు రూబీ ఆశామని, నాగలక్ష్మి, మేరి, పుష్పలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

ఖేలో ఇండియా కబడ్డీ రిఫరీగా బోగుళ్ల మురళీకుమార్

ప్రజాశక్తి - సామర్లకోట

మధ్య ప్రదేశ్ రాష్ట్రం ఇండోర్ లో ఈనెల 5వ తేది నుండి 10వ తేదీ వరకు జరగనున్న ఖేలో ఇండియా కబడ్డీ పోటీలకు రిఫరీగా సామర్లకోట పట్టణానికి చెందిన మరియు ప్రస్తుతం జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ విధులు నిర్వహిస్తున్న బోగుళ్ల మురళి కుమార్ ఎంపికయినట్లు కెలో ఇండియా, కబడ్డీ ఫెడ రేషన్ అఫ్ ఇండియా నుండి శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా మురళిని జిల్లా కబడ్డీ అధ్యక్షులు ఎ.వి.డి ప్రసాద్, కార్యదర్శి కొండపల్లి శ్రీనివాసు, కోచ్ పోతుల సాయి ప్రసాద్, తాళ్లూరి వైకుంఠం, నిమ్మకాయల కిరణ్ తదితరులు అభినందించారు.



రిఫరీ బోగుళ్ళ మురళి కుమార్

ఆశలు.. ఆవిరి..

గోదారి గలగలలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర బడ్జెట్ జిల్లా ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది. 2024 ఎన్నికలకు ముందు విడుదల చేసిన చివరి బడ్జెట్ కావటంతో కేటాయింపులు ఆశాజనకంగా ఉంటాయని అంతా భావించారు. అయితే ఆశలను ఆవిరి చేస్తూ ఎప్పటిలానే కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్ను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. కరోనా కాలంలో వ్యవసాయ రంగం అనేక మందికి ఉపాధి చూపించిన విషయం విధితమే. దేశంలో ప్రధాన రంగాల్లో ఒకటైన వ్యవసాయ రంగాన్ని, అన్నదాతలను ఈ ప్రభుత్వం మొండిచేయి చూపించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన నేపథ్యంలో మూడు జిల్లాలుగా ఏర్పడిన అనంతరం ప్రభుత్వ సిబ్బంది, కార్యాలయాల నిర్వహణకు ఆర్థిక అవసరాలు పెరిగాయి. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల ఆధునికీకరణ వంటి వాటికి సైతం కేటాయింపులు లేవు. ధవళేశ్వరం ఆనకట్ట నుంచి ప్రతి ఏటా వరదలు, వర్షాల నేపథ్యంలో లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదిలేస్తున్నారు. బహుళార్థ సాధక ప్రాజెక్టు పోలవరం పూర్తయితే నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పటికీ నిధుల కేటాయింపుల్లో కోత విధిస్తూ రావటంతో పనులు ఆలస్యమవుతున్నాయి.కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించ కపోవటమే ఈ దుస్థితికి కారణమని ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్షపార్టీలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

యువజన విద్యార్థి సంఘాల సమరయాత్రకు ఘన స్వాగతం

విద్యార్థి, యువజన సంఘాలు ప్రత్యేక హోదా, విభజన హామీల కోసం చేపట్టిన సమరయాత్ర 2.0కు ఉమ్మడి జిల్లాలో ఘన స్వాగతం లభించింది. రాజమహేంద్రవరంలో ఎస్కెవిటి డిగ్రీ కళాశాల, కాకినాడ జెఎన్టియుకేలో జరిగిన సభలలో అధిక సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వక్తలు చేసిన ప్రసంగాలు అందరినీ ఆలోచింపచేశాయి. విభజిత ఆంధ్ర ప్రదేశ్లో పరిశ్రమలు ఏర్పాటు, ఉద్యోగాలు కల్పన వంటివి క్రమంగా తగ్గిపోతున్నాయి. మరో వైపు ప్రతి ఏటా లక్షల సంఖ్యలో విద్యార్థులు ఉన్నత విద్య పూర్తి చేసుకుని కళాశాలల నుంచి బయటకొస్తున్నారు. స్థానికంగా ఉపాధి లేకపోవటంతో హైదరాబాద్, బెంగళూరు వంటి మహానగరాలకు తరలిపోతున్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు నడుంబిగించాయి. వామపక్షాలు ఇతర ప్రజా సంఘాలు ఈ యాత్రకు సంపూర్ణ మద్దతు తెలిపి ప్రత్యక్షంగా పాల్గొంటున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి చేపట్టిన యువగళంలో అధినేత ప్రసంగాలు కేవలం రాష్ట్ర ప్రభుత్వానికే పరిమితమవుతున్నాయి. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటు పరం చేయటం, విభజన హామీల అమలులో నిర్లక్ష్యంగా వహించటం, ప్రత్యేక హోదాకు మొండి చేయి చూపిస్తున్న కేంద్రంపై విమర్శలు చేయకపోవటం అవకాశ వాద రాజకీయాలను అద్దంపడుతుందని యువత విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కొనసాగుతున్న పేపరు మిల్లు కార్మికుల దీక్షలు

ఆంధ్ర పేపరు మిల్లు యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. వామపక్ష పార్టీలతో పాటు ఇతర ప్రజా, ఉద్యోగ సంఘాలు మద్దతుగా తెలుపుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రత్యక్షంగా పాల్గొని నిరసన తెలిపేందుకు కార్యాచరణ సిద్ధమవుతోంది. పేపరు మిల్లు కార్మికుల సమస్య పరిష్కారానికి ఎంపి భరత్ రామ్ కనీస చొరవ చూపటం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇటీవల నిర్వహించిన ఓ కార్యక్రమంలోనూ యాజమాన్యం తరుపున ప్రసంగం చేశారనే అభిప్రాయం కార్మికులలో వ్యక్తమవు తోంది. పేపరు మిల్లు యాజమాన్యం పారిశ్రామిక చట్టాలను సైతం తూట్లు పొడిచి కొత్త మంది అక్రమార్కుల సూచనలతో అక్రమాలకు తెరలేపిన విషయం విధితమే. ఈ పరిస్థితిని చక్కదిద్దే కార్మికుల తరుపున నిలవాల్సిన ప్రజా ప్రతినిధులు భిన్నంగా వ్యవహరించటం విమర్శలకు దారి తీస్తోంది.

జిఒ 1కు వ్యతిరేకంగా నిరసనలు

జీవో నెం.1కు వ్యతిరేకంగా నిరసనలు కొన సాగుతున్నాయి. ప్రజాస్వామిక హక్కులను కాలరాసేలా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.1పై నిరసన సెగలు వ్యక్తమవుతున్నాయి. అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా వెనక్కి తగ్గాలని లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

భాష్యం స్కూల్ స్పోర్ట్స్మీట్లో పాల్గొన్న విద్యార్థులు

క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఏలేశ్వరం ఎస్ఐ జి సతీష్ పిలుపునిచ్చారు. స్థానిక భాష్యం పాఠశాలలో రెండు రోజుల ఇంట్రా స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా భాష్యం పాఠశాల ఇన్చార్జ్ వల్లూరి గోవిందరాజు మాట్లాడుతూ ఏలేశ్వరంలో జరిగిన స్పోర్ట్స్ మీట్కు కాకినాడ జిల్లాలోని తుని, సామర్లకోట, పిఠాపురం, జగ్గంపేట, ఏలేశ్వరం విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ గొల్లపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయన్నారు. అనంతరం కో కో, కబడ్డీ, త్రో బాల్, కబడ్డీ, క్యారమ్స్, సెస్, వాలీబాల్ జూనియర్ సీనియర్ విభాగాల వారీగా విజేతలకు బహుమతులు అందజేశారు. భాష్యం పాఠశాల వివిధ బ్రాంచుల ప్రిన్సిపల్స్, క్రీడా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పద్దిరాజు తల్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జడ్పిటిసి

పలువురికి జడ్పిటిసి పరిమి పరామర్శ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామంతోపాటు మండలం లోని ఎన్టి రాజపురం గ్రామాలలో పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు శనివారం పలువురిని పరామర్శిం చారు. గండేపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి మమతా దేవి భర్త ఉప్పలపాటి సాయి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మమత దేవి కుటుంబ సభ్యు లను, ఇటీవల వైసిపి నాయకులు బోధ రామారెడ్డి తండ్రి అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను, వైసిపి సీనియర్ నాయకులు మరుకుర్తి పద్దరాజు తల్లి శనివారం మతి చెందడంతో పార్థివదేహానికి పూల మాలేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరితో పాటు మండలం లోని ఎన్ టి రాజపురం గ్రామ సర్పంచ్ బిక్కిన దేవి దుర్గగంగాధర్, సుంకవల్లి రమేష్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు శనివారం పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేస్తారు. 24 వ డివిజన్ పద్మనాభ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన ఇంటింటికి చెత్త సేకరణ, తడి పొడి చెత్త ను విభజించి ఇస్తున్న తీరును పర్యవేక్షించారు. కొన్నిచోట్ల డ్రైనేజీలపై స్లాబులు వేయడం వల్ల మురికి నీటిపారుదలకు అవరోధంగా ఉన్న విషయాన్ని గుర్తించారు. డ్రైనేజీలలో పూడికను తొలగించి మురికి నీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఏ డి సి ఆదేశించారు. ఆయన వెంట మాజీ డిప్యూటీ మేయర్ మీసాలు ఉదయ్ కుమార్ ఉద్యోగులు ఉన్నారు.

ఆదిత్యలో ముగిసిన ఆదిత్-2కె 23

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య బిజినెస్ మానేజ్ మెంట్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఆదిత్-2కె23 కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణారెడ్డి అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా హెూండా బిగ్ వింగ్ ఓనర్ వెంకట్, ఐ.వి.వై. ఓవర్సీస్ ప్రతినిధి వినయ్,టాటూ ఓలా ప్రతినిధి ఏడుకొండలు పాల్గొన్నారు. ఈ ముగింపు సమావేశంలో డాక్టర్ సుగుణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర నలు మూలల నుండి బిజినెస్ స్కూల్ విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభ పాఠవాలు మెరుగు పెట్టుకొనే సదవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు అభినంద నలు తెలిపారు. వక్తలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజంలో ముఖ్యంగా పారిశ్రామికంగా జరుగుతున్న మార్పులు, నూతన అభివృద్ధిని ఎప్పటికప్పుడు తెలుసుకుని తదనుగుణంగా మలుచుకోవాలని సూచించారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి ఆంగ్ల భాషపై పట్టు భావ వ్యక్తీకరణ, కమ్యూనికేషన్ స్కిల్స్ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మేనేజ్మెంట్ విద్యార్థులకు వినూత్నంగా ఆలోచించే నైపుణ్యం కావాలని థింక్, థింక్, థింక్ ఇవియే తారకమంత్రం కావాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రం,జ్ఞాపిక నగదు బహు మతులు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.విజయ భార్గవి, మేనేజ్మెంట్ విభాగాధిపతి ఎం.గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ పథకా లను విస్తతంగా ప్రచారం ప్రచారం చేయాలని ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రతిపాడులో జరిగిన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశానికి ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అమలు తీరును వివరించ వలసిన బాధ్యత వాలంటీర్లు, గృహ సారధుల పైన ఉందన్నారు. కార్యక్రమంలో మండల వైకాపా శ్రేణులు గహ సారధులు వాలంటీర్లు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం. 133/2020
ఓ.ఎస్.నెం. 60/2020

బిట్వీన్:
కొవ్వూరి నాగ వెంకట అప్పారెడ్డి ...పిటీషనర్లు /వాది
మరియు
వీర్నాపు అరుణ వగైరా ...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

టు: ఆర్-2:
మాదాసు విజయకుమారి, భర్త: లేటు వీర్నాపు జాబ్, వయస్సు 72 సం॥లు, గృహిణి, డో.నెం. 50-8-14, నెహ్రూ నగర్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా, RJY PJCJ.
...2వ రెస్పాండెంటు /2వ ప్రతివాది

నోటీసు

సదరు పై నెంబరు దావా /పిటీషనులో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా తప్పించుకొని తిరుగుచూ ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు దావా /పిటీషను మీ హాజరు కొరకు ది.13-02-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున మీరు **ది.13-02-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున ఈ వాజ్యము తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
సత్తి సూర్యనారాయణ రెడ్డి,
సత్తి శ్రీకర్ రెడ్డి,
పిటీషనరు /వాది తరపు అడ్వకేట్స్,
రామచంద్రపురం. సెల్: 98494 83239

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

ప్రజాశక్తి -అమలాపురం

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని నూతన పార్లమెంట్ కు భారతరత్న అంబేద్కర్ పేరు పెట్టాలని గల్లీ నుంచి ఢిల్లీ వరకు జెరిపోతుల పరుశు రామ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా పోరు యాత్ర శనివారం అమలాపురం చేరుకుంది. ఈ యాత్రకు అంబేద్కర్ వాదులు బుద్ధ విహార వద్ద స్వాగతం పలికారు. నాయకులు మాట్లాడుతూ రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం ఇండియన్ బ్యాంకింగ్ చరిత్ర అనే పుస్తకాన్ని రాసి రిజర్వు బ్యాంకు స్థాపనకు కారణం అయిన అంబేద్కర్ అలాంటి మహెూన్నత వ్యక్తి ఫోటో పాలకులు ఈరోజు వరకు ముద్రించ లేద అన్నారు. చరిత్రను వక్రీకరించాలని పాలకులు చుస్తునారనీ కరెన్సీ నోట్ మీద అంబేద్కర్ ఫొటో ముద్రించాలని పార్లమెంట్ లో చట్టం తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు పరుశరామ్, విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు బొంతు రమణ, న్యాయవాది యాళ్ల దొరబాబు, బిఎస్పి నాయకులు జిత్తుక సత్యనారాయణ, దేవరపల్లి వెంకటరమణ, పెయ్యల దుర్గాప్రసాద్, కాశీ వెంకటరావు, గోసంగి ఆనందరావు, మెండి డేవిడ్, సాపే రమేష్, పరమట సింగ్ తదితరులు పాల్గొన్నారు. **కోటనందూరు** అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిమాండ్ చేస్తూ సిఎపిపిఎస్ జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరుశురాం డిమాండ్ చేశారు. విశాఖ నుంచి ఢిల్లీ వరకు ప్రచారం నిర్వహిస్తూన్న జీపు జాతా శనివారం తుని పట్టణం చేరుకుంది. గొల్లప్పలో సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పరశురాం పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో బోడపాటి సతీష్, తంతటి కిరణ్ కుమార్ బోడపాటి శ్రీను, బోడపాటి రాంజీ, కళామహర పాల్గొన్నారు.

అమలాపురంలో ప్రజాపోరుయాత్రలోపాల్గొన్న నేతలు

సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల నియామకం

ప్రజాశక్తి - ఆలమూరు

వైసిపి పటిష్టత, ప్రజలతో మమేకయ్యే లక్ష్యంతోనే సచివాలయ కన్వీ నర్లను, గృహ సారథుల నియా మకం జరుగుతోందని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. చెముడు లంకలో శ్రీకృష్ణదేవరాయ ఫంక్షన్ హాల్ నందు ఆయన అధ్యక్షతన మండల వైసిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో సచి వాలయ కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చిర్ల మాట్లాడుతూ ప్రతి గ్రామ సచివాలయానికి వైసిపి పార్టీ తరపున ముగ్గురు కన్వీనర్లను నియమించారని, వీరిలో ఇద్దరు పురుషులు ఒకరు మహిళ ఉన్నారన్నారు. ప్రతి ఇంటికి ఇద్దరు గహ సారథులు ఉంటారని, వీరిలో ఒకరు పురుషుడు, ఒక మహిళ ఉన్నారన్నారు. ఈ నియమించబడిన కన్వీనర్లు గహ సారథులు 15 రోజుల వ్యవధిలో అన్ని కుటుంబాలను కలవాలన్నారు. అనంతరం గుమ్మిలేరు, చెముడులంక సర్పంచులు గుణ్ణం రాంబాబు,తమ్మన శ్రీనివాసులకు సేవ పురస్కార అవార్డులు స్వీకరించిన సందర్భంగా వారిని చిర్ల అభినందించారు. కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్పిటిసి సభ్యురాలు తోరాటి సీతానమహాలక్ష్మి, మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, ఎంపిడిఒ కె.జాన్ లింకన్, నెక్కంటి వెంకటరాయుడు, రావాడ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎ ంఎల్ఎ జగ్గిరెడ్డి

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 574/2019

Between:
M.Rama Rao ...*Plaintiff*
AND
1. Sambathula Venkateswara Rao, R/o. Prakasa Rao, D.No. 3-44, Rajanagaram, E.G.Dist.,
2. Sambathula Sridevi, W/o. Venkateswara Rao, D.No. 3-44, Rajanagaram, E.G.Dist.,
3. Sambathula Srinivasa Rao, S/o. Prakasa Rao, D.No. 3-44, Rajanagaram, E.G.Dist.,
4. Sambathula Subba Lakshmi, W/o. Prakasa Rao, D.No. 3-44, R/o. Rajanagaram, E.G.Dist.,
...*Defendants*

పై నెంబరు తాలూకు 1 నుండి 4 ప్రతివాదులు అయిన మీకు పై నెంబరు కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై నెంబరు దావా **ది. 06-02-2023వ తేదీకి** వాయిదా అయి వున్నది. కావున మీరు ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి ఆక్షేపణలు తెలియపర్చుకోని ఎడల పరోక్షమునందు తీర్మానించెదరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి జి.వి.రామలక్ష్మి
04-02-23. అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 60/2020

బిట్వీన్:
కొవ్వూరి నాగ వెంకట అప్పారెడ్డి ...వాది
మరియు
వీర్నాపు అరుణ వగైరా ...ప్రతివాదులు

టు: డి-2:
మాదాసు విజయకుమారి, భర్త: లేటు వీర్నాపు జాబ్, వయస్సు 72 సం॥లు, గృహిణి, డో.నెం. 50-8-14, నెహ్రూ నగర్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా, RJY PJCJ.
...2వ ప్రతివాది

నోటీసు

సదరు పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా తప్పించుకొని తిరుగుచూ ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు దావా మీ హాజరు కొరకు ది.13-02-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున మీరు **ది.13-02-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున ఈ వాజ్యము తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
సత్తి సూర్యనారాయణ రెడ్డి,
సత్తి శ్రీకర్ రెడ్డి,
వాది తరపు అడ్వకేట్స్,
రామచంద్రపురం. సెల్: 98494 83239

బాలుని గుండె శస్త్రచికిత్సకు దాతల సాయం కోసం వినతి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండల పరిధిలోని మెర్లపాలెంకు చెందిన గార్లపాటి పృథ్వి(14)కి గుండె లోని కవటాలు సరిగ్గా పనిచేయకపోవడంతో గుండె మార్పిడి చికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఈ చికిత్స కోసం రూ.30 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో కూలి పని చేసుకుని బాలుని తండ్రి వైద్యం చేయించేందుకు దాతలు సహకరించాలని శనివారం విలేకరులకు వద్ద కోరారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి చైల్డ్హార్ట్ కేర్ ఆసుపత్రిలో గుండె మార్పిడి చేసేందుకు వైద్యులు అంగీకరించారని బాలుని తండ్రి తెలిపారు. పృథ్వికి గుండె మార్పిడి చికిత్సకు సాయం అందించే దాతలు సాయాన్ని గూగుల్ పే ద్వారా, ఫోన్ పే ద్వార 9989329837 అందించి తమ కుమారుడి ప్రాణలు కాపాడాలని పృథ్వి తల్లిదండ్రులు విన్నవించారు.

MUNICIPAL CORPORATION, RAJAMAHENDRAVARAM

Engineering Section : e-Procurement Tender Notice

NIT No. 475/MCR/General/2022-23 Dt:03-02-2023

Online tenders are invited from the eligible contractors on e-procurement for 1 work for with an Estimated Contract Value of Rs. 84,10,471/-

1. Tenders can be down loaded. The tender schedules for the above works will be available from 03-02-2023 at 02:00 P.M on wards. 2. Last date of time of receipt of tenders on or before dt. 17-02-2023 upto 2:00 PM.

2. Further details can be seen at 'e'-procurement website www.apeprocurement.gov.in & https://tender.apeprocurement.gov.in

Sd/- **K.DINESH KUMAR,** I.A.S.,
COMMISSIONER
Municipal Corporation, Rajamahendravaram

'రాజధానిపై సిఎం జగన్ కొత్త డ్రామా'

ప్రజాశక్తి- రావులపాలెం

రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను, మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుపై ప్రజల దృష్టిని మరల్చేందుకు సిఎం జగన్ విశాఖ రాజధానిగా పాలన సాగిస్తానని కొత్త డ్రామాకు తెరలేపారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొత్తపేట మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానంద రావు ఆరోపించారు. శనివారం రావులపాలెంలో క్లస్టర్ 3 సమావేశం ఇన్ఛార్జి చిలువూరి సతీష్ రాజు అధ్యక్షతన జరిగింది. సత్యానందరావు మాట్లాడుతూ టిడిపి యువనేత నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రతో వైసిపిలో ఑ణుకు పుట్టిస్తోందన్నారు.ఎన్ని రాజకీయాలు చేసినా వైసిపికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సమస్యాత్మక బూత్ లకు సంబంధించి బూత్ కన్వీనర్లు, సెక్షన్ ఇంఛార్జు ప్రత్యేక దష్టి సారించి ఓటర్లను కలుసుకోవాలని కోరారు. సమావేశంలో గుత్తుల పట్టాభిరామారావు, జక్కంపూడి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.